మనం
కడప | అన్నమయ్య

# తిరుపతి నుండి విదేశాలకు అంతర్జాతీయ విమాన విమాన సర్వీసుల ఏర్పాటుచేయండి

## ఎంపీ మేడా రఘునాథరెడ్డి



మనం న్యూస్ ఫిబ్రవరి 10

తిరుపతి విమానాశ్రయం నుండి గల్ఫ్,యూరప్,అమెరికా మరియు అబుదాబి దేశాలకు నేరుగా అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించాలని తద్వారా రాయలసీమ ప్రాంత ప్రజలకు సౌకర్యం ఉంటుందని రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాధరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని వైఎస్సార్ కడప, అన్నమయ్య,నెల్లూరు, చిత్తూరు మరియు అనంతపురం జిల్లాలకు చెందిన ప్రజలు అత్యధిక సంఖ్యలో గల్ఫ్, యూరప్ మరియు పాశ్చాత్య దేశాలలో ఉపాధి పొందుతున్నారని అయన గుర్తు చేశారు. ఈ ప్రాంతాలనుండి ప్రయాణీకులు ఉన్నత విద్య, ఉద్యోగరీత్యా, వ్యాపారం కోసం తరచుగా ప్రయాణిస్తుంటారని, తిరుపతి నుండి నేరుగా అంతర్జాతీయ కనెక్టివిటీ లేకపోవడం వలన చెన్నై, బెంగళూరు మరియు హైదరాబాద్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఇది అనవసరమైన ఆర్థిక భారాన్ని ముఖ్యంగా ఉపాధి కోసం వెళ్ళేవారికి ఆర్థిక పరమైన భారాన్ని ఎక్కువ ప్రయాణ సమయాన్ని తీసుకుంటుందని అయన అన్నారు. సీనియర్ సిటిజెన్ లకు, మహిళలు మరియు పిల్లలకు ప్రయాణం మరింత ఇబ్బందిగా మారిందని తెలిపారు.ఇదే కాకుండా దేశంలోని అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక క్షేత్రం అయినా తిరుమలకు పాశ్చాత్య దేశాలలో నివసిస్తున్న ఎన్నారైలు నేరుగా తిరుపతికి రావడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అయన అన్నారు. ప్రయాణీకుల ప్రయోజనాల దృష్ట్యా మరియు ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తిరుపతి నుండి నేరుగా గల్ఫ్ మరియు వివిధ దేశాలకు నేరుగా అంతర్జాతీయ సర్వీసులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా విమానయాన సంస్థలు మరియు విమానాశ్రయ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మనం తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన అన్నమయ్య జిల్లా టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు

**మనం తెలుగు దినపత్రిక ప్రజల అభిమానాన్ని మరింత చేరువ కావాలి**

**ప్రజల పక్షాన గొంతుకై మనం తెలుగు దినపత్రికి నిలవాలి**







రాయచోటి,న్యూస్, ఫిబ్రవరి10, అన్నమయ్య జిల్లా.
మనం తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ 2026 ను అన్నమయ్య జిల్లా టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద ప్రజల పక్షాన నిరంతరం సమాజానికి ఉపయోగపడే విధంగా నిజాలను నిర్భయంగా రాస్తూ తనదైన ముద్ర వేసి అనంతి కాలంలో అంచలు అంచలుఎదిగిన మనం తెలుగు దినపత్రికలు ప్రజల యొక్క అభిమానాన్ని రాబోవుకాలంలో అన్ని వర్గాలకు చేరువు కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల మనం బ్యూరో కొండూరు రఘురాం రాజు, రాయచోటి మనం ఇంచార్జ్, కొండూరు రవిరాజు, చోళ రాజు ప్రవీణ్ కుమార్ రాజు, జయ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్‌ఏల భవన నిర్మాణం కోసం 50వేలు ఆర్థిక సహాయం చేసిన టిడిపి నాయకులు రాజుకుంట నరసింహ

**మండలంలోనీ పేద ప్రజలకు నేనున్నానంటూ భరోసా ఇస్తు ఆపద్బాంధవుడులా**

**ఆర్థిక సహాయం చేస్తున్న టిడిపి నాయకులు రాజుకుంట నరసింహ**



చిట్వేలి ఫిబ్రవరి10 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని స్థానిక రెవిన్యూ కార్యాలయం ఆవరణలో వీఆర్ఏల భవన నిర్మాణం నిర్వహిస్తుండగా భవన నిర్మాణం కొరకు 50.వేలు ఆర్థిక సహాయం అందించిన చిట్వేలి మండల టిడిపి నాయకులు, సర్పంచ్ రాజుకుంట నరసింహ. ఈ సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో కానీ, ఆయన సొంత మండలం చిట్వేలి మండలం కానీ పేద ప్రజలు ఎటువంటి ఇబ్బందుల్లో ఉన్న అది సోషల్ మీడియా ద్వారా కానీ, స్నేహితులు ద్వారా కానీ ఆయన దృష్టికి తీసుకెళ్తే కచ్చితంగా ఆర్థిక సహాయం చేసి ఆ ఫ్యామిలీకి అండగా ఉంటారు. అలాగే ఆయన అటు రాజకీయాల్లోనూ, ఇటు కాంట్రాక్టర్ గా ప్రజల్లో మంచి పేరు సంపాదించుకుంటు న్నారు. ఇప్పుడున్న కాలంలో సొంతవారు అడిగితే కానీ డబ్బులు ఇవ్వని సమాజంలో ఆయన పేద ప్రజల కోసం మూడో కంటికి తెలియకుండా ఎన్నో సహాయాలు చేస్తూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజల మన్ననలను పొందుతున్నారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసుకొని పేద ప్రజల కోసం నేనున్నానంటూ ఎంతోమంది కుటుంబాలకు భరోసా ఇస్తూ ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఇటువంటి వ్యక్తి, ప్రజల మనిషి రాజకీయాలలో ఉండడం ప్రజలకు చాలా అవసరమని ప్రజలు కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, మాజీ ఎంపిటిసి శివప్రసాద్ రాజు, సిపిఎం నాయకులు పందికాళ్ళ మణి, మాదినేనీ రాజా, సాయి, మండలంలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

# గడికోటలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం

**పాల్గొన్న కుటుంబ సాధికార సారథులు , కార్యకర్తలు - పల్లెల వారిగా సమస్యల పరిష్కారం పై చర్చ**

**ఉత్సాహంగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు**





వీరబల్లి ,మనంన్యూస్, ఫిబ్రవరి 10 కడపజిల్లా . రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆదేశాల మేరకు మండలం లోని గడికోట గ్రామపంచాయతీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమావేశాన్ని శనివారం మధ్యాహ్నం పోట్రాజు గారి పల్లి వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కుటుంబ సాధికార సారధులతోపాటు వివిధ కమిటీలకు సంబంధించిన కార్యవర్గం సభ్యులు, బూత్ కన్వీనర్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎ. రాజ రాజు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. టిడిపి పార్టీ పటిష్టత తో పాటు ,పల్లెల వారిగా కార్యకర్తలు తెలియజేసిన సమస్యల పరిష్కారం పై మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు చర్చించడం జరిగింది. కుటుంబ సాధికార సారధులు, బూత్ కన్వీనర్లు పార్టీ కోసం ఏ విధంగా పని చేయాలి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసి ఎలా అందించాలో ఆయన వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సీతారామరాజు, రమణ, మధుసూదన్ రాజు ,అలీ బాబు, రాజేంద్ర రాజు, ఏబీ ప్రభాకర్ రాజు, శివకుమార్, రామాంజి, రామసుబ్బారెడ్డి, గంగాధర్, రామ్మోహన్ రాజు, భూపతి రాజు, ప్రభాకర్ రాజు పెద్ద సంఖ్యలో యువకులు పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గోడపత్రాల ఆవిష్కరణ**

ముద్దనూరు, ఫిబ్రవరి, 10, (మనం న్యూస్): తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన చేపడుతున్న సార్వత్రిక సమ్మె కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మంగళవారం సమ్మె గోడ పత్రాలను అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రలో అధికారం లోకి వచ్చినప్పటి నుంచి కార్పొరేట్ సంస్థలనే ఎజెండాగా పెట్టుకొని కార్మికులకు తీవ్ర అన్యాయాన్ని చేకూరుస్తున్నారని కార్మికుల హక్కులకై 12వ తేదీ దేశవ్యాప్తంగా చేపడుతున్న సార్వత్రిక సమ్మెను కార్మికులంతా కలిసి జయప్రదం చేయాలని సూచించారు. కార్మిక కోడ్లు అమలులోకి వస్తే 8గం ల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, సంఘం పెట్టుకునే హక్కు సంఘాల రిజిస్ట్రేషన్లు, సంఘాల గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయన్నారు. మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాలు రద్దు చేసి జీ రామ్ జి కొత్త స్కీమ్ ను తెచ్చి గ్రామీణ వ్యవసాయ కూలీలందరికీ తీవ్ర అన్యాయం చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు, ముద్దనూరు ప్రాజెక్టు నాయకురాలు కళావతి, హైమావతి, భవాని, సుబ్బలక్ష్మి, పద్మావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

**" మనం " కథనానికి స్పందన**

పెనగలూరు(ఫిబ్రవరి 10),మనం న్యూస్:తిరుపతి జిల్లా పెనగలూరు మండలం చక్రం పేట ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు పి. తిరుపాల్ ను డి ఈ వో కేవిఎన్ కుమార్ సస్పెండ్ చేసారు. సోమవారం " మనం " దిన పత్రికలో " కీచక ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి " అనే శీర్షిక తో కథనం ప్రచురితమైనది. వెంటనే మండల, జిల్లా విద్యా శాఖ అధికారులు పూర్తి వివరాలు పరిశీలించి ఉపాధ్యాయుడు పి. తిరుపాల్ ను సస్పెండ్ చేసారు.

# బడ్జెట్‌లో ఆర్థిక క్రమశిక్షణ

**లి మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలు నెరవేరాలేదని ఓ వైపు ఆవేదన - రాజ్యసభలో బడ్జెట్ కి మద్దతూ తెలిపిన మేడ**

మనం న్యూస్ ఫిబ్రవరి 10: రాజ్యసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డి కేంద్ర బడ్జెట్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ కనిపిస్తోందని అయన పేర్కొన్నారు. మొత్తం వ్యయం సుమారు ₹53.5 లక్షల కోట్లు, జీడీపీలో 4.3 శాతం ఆర్థిక లోటు లక్ష్యంతో బడ్జెట్ సమతుల్యంగా ఉందన్నారు. అయితే, దేశ ఆర్థిక వృద్ధి ప్రధానంగా వినియోగంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు, చిన్న వ్యాపారులు, యువ వ్యవస్థాపకులు ఆశలు పూర్తిగా నెరవేరలేదని ఎంపీ మేడా సభ లో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మూడు ముఖ్య అంశాలను రాజ్యసభ దృష్టికి తీసుకెళ్లారు..

**మధ్యతరగతికి పన్ను భారంలో ఉపశమనం లేదు**

వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు పెరుగుతున్నప్పటికీ పన్ను స్లాబులు యథాతథంగా కొనసాగడం వల్ల ద్రవ్యోల్బణ ప్రభావంతో మధ్యతరగతి ప్రజలపై అదనపు భారముందని మేడ సభ దృష్టికి తీసుకెళ్లారు. సంవత్సరానికి సుమారు ₹15 లక్షల ఆదాయం ఉన్న కుటుంబాలు గృహం, ఆరోగ్యం, విద్య ఖర్చులతో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నాయని వీరికి 30 శాతం గరిష్ట పన్ను రేటు తక్కువ ఆదాయ స్థాయిలోనే వర్తించడంతో పెట్టుబడులు, వినియోగం దెబ్బతింటున్నాయని, ఈ పరిమితిని పెంచాల్సిన అవసరం ఉందని అయన అన్నారు.. స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచకపోవడం కూడా నిరాశ కలిగించిందని విమర్శించారు.



**వ్యాపారాలకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లోపం**

వ్యాపార వాతావరణాన్ని మెరుగుపర్చాల్సిన సమయంలో దీర్ఘకాలిక పన్ను వివాదాల పరిష్కారానికి ప్రత్యేక పథకం లేకపోవడం నిరుత్సాహకరమని మేడ సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం లక్షలాది పన్ను అప్పీలు పెండింగ్‌లో ఉండటంతో వ్యాపార మూలధనం నిలిచిపోతోందని తెలిపారు. జీఎస్టీ అమలులో కొంతమంది ఫీల్డ్ అధికారులు అనవసర నోటీసులు జారీ చేస్తూ వ్యాపారులను వేధిస్తున్నారని, నమ్మకపూరిత విధానం అవసరమన్నారు. అలాగే, వర్క్స్ కాంట్రాక్టుల్లో ఉపకాంట్రాక్టర్లకు 5% జీఎస్టీ రాయితీ సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ వల్ల ఎంఎస్ఎంఈలకు నష్టం జరుగుతోందని, జీఎస్టీ రిఫండ్లు సమయపాలనతో ఇవ్వాలని కోరారు.

**జనాభా లాభాన్ని ఉపయోగించుకునే విధానాలు అవసరం**


మన జనాభాలో దాదాపు 65% మంది 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు, మరియు పని చేసే వయస్సు గల జనాభా 2041 నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా. ప్రభుత్వ ఉపాధి మాత్రమే ఏటా అవసరమైన దాదాపు కోటి ఉద్యోగాలను సృష్టించదు. కాబట్టి, ముఖ్యంగా అధిక వృద్ధి చెందు తున్న రంగాలలో యువ వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడంపై దృష్టి పెట్టాలని అయన సూచించారు. మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, టియర్2, టియర్3 నగరాల్లోనూ వ్యాపార అవకాశాలు పెంపొందించేలా క్రెడిట్ గ్యారంటీ, నియంత్రణ సడలింపులు అవసరమన్నారు. వికసిత భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా దీర్ఘకాలిక ఎంట్రప్రెన్యూర్‌షిప్ డివిడెండ్ రోడ్‌మ్యాప్ రూపొందించాలని సూచించారు. ఈ అన్ని సూచనలతో పాటు, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర బడ్జెట్ 202627కు తన మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎంపీ శ్రీ మేడా రఘునాథ్ రెడ్డి రాజ్యసభలో తెలిపారు.

## శాసనసభ్యులకు ప్రత్యేక క్రీడా పోటీలు

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన**

**ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం**

**పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అసెంబ్లి సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ శాప్ చైర్మన్ రవినాయుడు, ఎండి భరణి**



రాయచోటి ,మనం న్యూస్, ఫిబ్రవరి 10, అన్నమయ్య జిల్లా.

రాజకీయ ఒత్తిడిలో నిరంతరం గడిపే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని, కొత్త ఉత్సాహాన్ని ఇచ్చేందుకు శాసనసభ సభ్యులు (ఎమ్మెల్యేలు), మండలి సభ్యులకు (ఎమ్మెల్సీలు) ప్రత్యేక క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ లతో కలిసి ఆయన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు.

గత ఏడాది తరహాలోనే ఈసారి కూడా అత్యంత వేడుకగా ఈ కార్యక్రమాలను నిర్వహించాలని స్పీకర్ అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సమావేశాల సమయంలో నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఒక రోజు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడాలలో గెలిచిన వారికి బహుమతి ప్రధానం జరగనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వారి ఆసక్తిని బట్టి పురుషులకు, మహిళలకు విడివిడిగా వివిధ క్రీడా పోటీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్‌లు అనురాధ, యార్లగడ్డ వెంకటరావు, కూన రవికుమార్, సాప్ (శాప్) చైర్మన్ రవినాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని పలు సూచనలు చేశారు. త్వరలోనే ఈ క్రీడల పూర్తి షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేయనున్నారు.

## అధిక దిగుబడులు పొందాలంటే పొటాషి ఆధారిత ఎరువులు తప్పనిసరి




ముద్దనూరు, ఫిబ్రవరి, 10, (మనం న్యూస్): మండల పరిధిలోని కోడిగాళ్లపల్లె గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలపై అధిక దిగుబడులు సాధించాలంటే పొటాష్ ఆధారిత ఎరువులను పంటలపై క్రమ పద్ధతిలో ఉపయోగించాలని పొటాషి కలిగిన ఎరువులు ఉపయోగించడం వలన పూత పిందె అభివృద్ధి చెంది నాణ్యతతో కూడిన దిగుబడులు పొందవచ్చునని వివరించారు. మొక్కజొన్న, కొర్ర, రాగి తదితర పంటలను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష,మహిళా పోలీసు మౌనిక,పకృతి వ్యవసాయ సిబ్బంది రామాంజులమ్మ గ్రామ రైతులు పాల్గొన్నారు.


## చిన్న పత్రికలకు ప్రభుత్వం న్యాయం చేయాలి: జాప్



సిద్ధవటం ఫిబ్రవరి 10 (మనం న్యూస్): మనం న్యూస్ ) రాష్ట్రం లోని చిన్న పత్రికల మనుగడ కోసం, అందులో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రెడిటేషన్లు మంజూరు చేయాల ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి జార్జి, నాగెండ్ల వెంకట సుబ్బా రెడ్డి లు కోరారు. మంగళ వారం కడపలో వారు మాట్లాడుతూ.. అందరికీ న్యాయం జరిగేలా కూటమి ప్రభు త్వం కొన్ని నిబంధనలు సడలించి అక్రెడిటే షన్లు మంజూరు చేయా లని జర్నలిస్టులు కోరారు. ప్రభు త్వ పథకాలను ప్రజల్లోకి తీసుకె ళు తూ ఎప్పటి కప్పుడు వార్తలు ప్రచురి స్తున్నప్పటికీ, నిబంధనల పేరిట ఆయా పత్రికలకు ప్రాధా న్యత ఇవ్వడం లేదని అన్నారు. చాలా కాలం నుండి జర్నలిస్టు లుగా పని చేస్తున్న వారికి కొన్ని సడలింపులు ఇచ్చి అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు.ఆన్ లైన్ లో పేర్లు రిజిస్టర్ చేసు కున్న విలేకరుల విషయం లో జిల్లా సర్వోన్నతాధికారి, అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్ రెండవ విడతలో తగు న్యాయం చేయాలని వారు కోరారు.

## నిత్యపూజ కోనలో ఏర్పాట్లు పరిశీలించిన తాసిల్దార్

సిద్ధవటం ఫిబ్రవరి 10(మనం న్యూస్ ) : లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య స్వామి కోన లో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఏర్పాట్లను పరిశీలించడానికి రాజంపేట సబ్ కలెక్టర్ భావన, కడప ఆర్డిఓ జాన్ ఇర్విన్ బుధవారం వస్తున్నట్లు సమాచారం రావడంతో మంగళవారం సిద్ధవటం మండల తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు పంచలింగాల గుడి వద్ద ఏర్పాట్లు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్ బాబు,వీఆర్ఓ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మహిళల రక్షణే లక్ష్యంగా కొనసాగుతున్న పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్

**గ్రామాలు కాలనీల్లో మహిళా భద్రత పై విస్తృత అవగాహన**

224

కడప ఫిబ్రవరి 10(మనం న్యూస్)

వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు, "మహిళా భద్రత స్పెషల్ డ్రైవ్"లో భాగంగా వై.ఎస్.ఆర్ కడప జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు, పట్టణ ప్రాంతాల్లో పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ అధికారులు మంగళవారం గ్రామాలు, కాలనీలను, పాఠశాలలను సందర్శించి మహిళలు, యువతులు, బాలికలతో ముఖాముఖి మాట్లాడి వారి భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ, గౌరవం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన భారత న్యాయ సంహిత (బియన్ యస్ )లోని ముఖ్యమైన చట్టాలు, శిక్షల వివరాలు, వాటి ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీస్ సహాయం తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని

అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని

వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎదురయ్యే ప్రమాదాలను అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా సైబర్ సెల్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు లేదా సైబర్ మోసాల సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు: డయల్ -112 అత్యవసర పోలీస్ సహాయం 1091 మహిళలపై వేధింపులు

181 గృహ హింస, మహిళా సహాయం

1098 చైల్డ్ లైన్ (పిల్లల రక్షణ)

1930 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నంబర్




**సైబర్ మిత్ర సైబర్ అవగాహన, సహాయం**

మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## దొంగతనం కేసు చేదించిన రైల్వేకోడూరు పోలీసులు

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ సి. చంద్రశేఖర్**

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 10, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని రాఘవ రాజాపురం రాచపల్లి గ్రామానికి చెందిన అనసూయమ్మ తన బంగారు పోయిందని 9వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టి రెండు రోజుల్లోనే కేసును చేదించారు. ఈ సంఘటనపై రైల్వే కోడూరు అర్బన్ సిఐ సి చంద్రశేఖర్ మరియు ఎస్సై ఎల్వీఎన్ ప్రసాద్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాఘవ రాజాపురం రాజ పల్లి గ్రామానికి చెందిన చమ్మర్తి అనసూయమ్మ ఏపీఎండిసి మంగంపేటలో అటెండర్ గా విధులు నిర్వర్తిస్తున్నది అని తెలియజేస్తూ అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన చెన్నమ్మ అనే ఆమె మూడు సంవత్సరాల నుండి ఆమె ఇంట్లో పనికి వస్తూ ఉండేది అని చెన్నమ్మ ఇంటికి పనికి వచ్చినప్పుడు ఇంట్లో పనులన్నీ ముగించుకొని తర్వాత తిరిగి వెళ్ళేటప్పుడు ఆమె ఇంట్లో మిగిలిన భోజనాన్ని ఒక నల్లటి కబుర్లు వేసుకొని వెళ్లలేదని ఈ క్రమంలో ఆదివారం అనసూయమ్మ సెలవు అయినందున ఇంటి వద్ద ఉండగా తన పనిమనిషి చెన్నమ్మను ఇంట్లో పనులు చేయడానికి ఉదయం పిలవగా ఆమె వచ్చి ఇంట్లో పనులన్నీ చేసి మధ్యాహ్నం



ఒంటిగంటకు భోజనం చేసి కొంత భోజనాన్ని తన సంచిలో వేసుకొని ఇంటికి వెళుతూ తన అన్నం సంచిక బదులు అనసూయమ్మ యొక్క బంగారు చేను మరియు ఉంగరం ఉన్న బ్యాగును పొరపాటున తీసుకుపోయిందని , ఆమె వెళ్లిన కాసేపటి తర్వాత బంగారు వస్తువులు ఉన్న సంచిని చూసుకోగా ఆమె సంచిక బదులుగా చిన్నమ్మ యొక్క సంచి ఉండడంతో వెంటనే చెన్నమ్మ కు ఫోన్ చేసి నా బ్యాగు నువ్వు తీసుకెళ్లావు తీసుకొని రా అనడంతో బ్యాగ్ ఇంట్లో పెట్టి డ్వాక్రా పనులకు వెళ్లగా ఆ సమయంలో ఆమె మనవడు అయిన మురళి ఆమె తెచ్చిన అనసూయమ్మ బ్యాగులోని బంగారు వస్తువులను గమనించి వాటిని దొంగలించి రైల్వేకోడూరులో కుదువ పెట్టడానికి వీలు సమయంలో ప్రభుత్వ బాలికల పాఠశాల వద్ద సీఐ సి చంద్రశేఖర్ అరెస్టు చేసి అతని వద్ద నుండి దొంగిలించబడిన సుమారు నాలుగు లక్షల విలువ గల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించడం జరిగిందని తెలియజేస్తూ ఈ కేసులు తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని అని వివరాలు తెలిపారు. ఈ కేసు చేదనలో కృషి చేసిన రైల్వే కోడూరుమహిళా ఏ ఎస్ ఐ విజయ లక్ష్మీ , హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రాజు, కానిస్టేబుల్ రవి కుమార్ లకు సిఐ, ఎస్సై లు అభినందించి నగదు పారితోషకం బహూకరించారు.

## పోటీ పరీక్షలు ఏవైనా...ఫలితాలు మురళి విద్యార్థులకే సాధ్యం

**ఆర్ఎంఎస్ పరీక్ష ఫలితాలలో మెరిసిన మురళి యుపి స్కూల్ విద్యార్థి**

**దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలలో సత్తా చాటిన పణి రామ్ వర్మ**

రాయచోటి, మనం న్యూస్, ఫిబ్రవరి 1 0, అన్నమయ్య జిల్లా.

ఆర్ఎంఎస్,సైనిక్,జవహర్ నవోదయ లాంటి పోటీ పరీక్షలు ఏవైనా ఫలితాలు మాత్రం మురళి యుపి స్కూల్ కే సాధ్యం అవుతున్నాయి.ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ తో పాటు జవహర్ నవోదయ పరీక్షా ఫలితాలలో కూడా తమ సత్తా చాటుతున్న మురళి స్కూల్ విద్యార్థులు రెండు రోజుల క్రితం విడుదలైన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ పరీక్ష ఫలితాలలో మురళి స్కూల్ విద్యార్థి దేశస్థాయిలో ర్యాంకు సాధించి మరో సారి ఆల్ ఇండియా స్థాయిలో మురళి యుపి స్కూల్ పేరును నిలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 5 రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ లో ప్రవేశానికి జరిగిన పరీక్ష ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి.ఈ పరీక్షా ఫలితాలలో దక్షిణ భారతదేశంలోని 5 రాష్ట్రాలలో రాయచోటికి చెందిన మురళి యూపీ స్కూల్ విద్యార్థి పణి రామ్ వర్మ ప్రత్యేక స్థానంలో నిలిచారు.గత ఏడాది కూడా మురళి యుపి స్కూల్ నుండి నితిన్,రెడ్డి రాకేష్‌లు ఎంపికయ్యారు. ఈ ఏడాది మురళి యుపి స్కూల్ నుండి పణి రామ్ వర్మ 150 మార్కులు గాను 138 మార్కులు సాధించి దక్షిణ భారతదేశంలో సత్తా చాటడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ సరితాదేవి, ప్రిన్సిపల్ లక్ష్మీప్రియ లతో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.





## శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర పోస్టర్ మరియు కర్రపత్రాలను ఆవిష్కరించిన టిడిపి యువ నాయకుడు మౌర్యరెడ్డి

మనం న్యూస్: మంగళవారం రోజు మండలంలోని అనంతపురం గ్రామం నందు వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఆలయ అధికారులు మరియు పోలీసులు మండల టిడిపి నాయకులతో కలసి ఏర్పాట్లను పరిశీలించి,అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్యా రెడ్డి..ఈ ఈ సందర్భంగా ఆలయ అధికారులు మండల నాయకులతో కలిసి శ్రీ గంగమ్మ తల్లి జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మదన్మోహన్, టిడిపి నాయకులు ఉమాపతిరెడ్డి, జయరాం రెడ్డి, వెంకట్రాంరెడ్డి, రెడ్డయ్య, గురు స్వామి మరియు మండల స్థాయి పోలీస్ అధికారులు,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిద్ధవటం ఫిబ్రవరి 10(మనం న్యూస్)

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది మండల కేంద్రమైన సిద్దవటంలో ఈ నెల 12వ తేదీన జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెలో రైతులు, కూలీలు, కర్షకులు, కార్మికులు, తదితర గ్రామ ప్రజలందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అరవింద్ కుమార్ కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ రైతులు తమ హక్కులు తెలుసుకొని వాటి గురించి పోరాడి సాధించుకోవాలని అలాగే కార్మికులు తమకు ఉపాధి కల్పించి కనీస వేతనం నేటి ధరలకు అనుగుణంగా పెంచి ఇవ్వాలని డిమాండ్ చేసి సాధించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది

డిమాండ్స్:-

కార్మికులు బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి.

ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ ఆపాలి.

కనీస వేతనం 26,000 చెల్లించాలి.

కొత్త ఉపాధి హామీ చట్టం జి.రాంజీ రద్దు చేయాలి 200 రోజులు పని కల్పించాలి రూ.600 వేతనం ఇవ్వాలి.

కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ రూ.20వేలు పంట రుణాలు ఇవ్వాలి.

అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.

అంగన్వాడి, ఆశా, మిడ్ డే మీల్, ఆర్పీ, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

బిల్డింగ్, ముఠా, ఆటో, గిగ్ వర్కర్స్ మొదలగు అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలి.

విద్యుత్ విత్తనాల సవరణ బిల్లులను రద్దు చేయాలి స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి.

సిపిఎస్ రద్దు-పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలి.

అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, భూములు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల కోసం పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అరవింద్ కుమార్ కార్యదర్శి సురేష్ బాబు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయం కార్మిక సంఘం అధ్యక్షులు అరవింద్ కుమార్, కార్యదర్శి సురేష్ బాబు, సిఐటియు నాయకులు వెంకటపతి, రైతులు, కార్మికులు, కూలీలు, కర్షకులు, డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ం

## రూ.3.75కోట్లతో పొట్టిపాడు రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



(మనం న్యూస్): నియోజకవర్గ పరిధిలోని పొట్టిపాడు రోడ్డు పనులకు మంజూరైనా 3కోట్ల 75లక్షల రూపాయలతో పనులు ప్రారంభించుటకు భూమిపూజ చేసిన మీూా నంద్యాల వరదరాజులరెడ్డి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య గారు,మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి గారు,కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ గురివిరెడ్డి గారు, రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి గారు, యువనాయకుడు బచ్చల వీరప్రతాప్,టిడిపి జిల్లా జెనరల్ సెక్రెటరీ జబిబుల్లా,పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,బొల్లవరం వెంకటేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, యనమల రామసుబ్బారెడ్డి,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు,యనమల రామసుబ్బారెడ్డి,రమణ యాదవ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఉల్లిపాయల మాటున గంజాయి స్మగ్లింగ్..

**గుట్టురట్టు చేసిన అన్నమయ్య జిల్లా పోలీసులు - రూ. 44.65 లక్షల విలువైన దాదాపు 179 కేజీల గంజాయి స్వాధీనం.**

**ఒక ఆటో, ఇద్దరు నిందితుల అరెస్ట్ మరో నలుగురి కోసం గాలింపు.**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**



రాయచోటి ,మనం న్యూస్, ఫిబ్రవరి 10, అన్నమయ్య జిల్లా.

జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసు యంత్రాంగం మరో భారీ గంజాయి స్మగ్లింగ్‌ను ఛేదించింది. ఉల్లిపాయల వ్యాపారం ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ముఠాను మదనపల్లె తాలూకా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మీడియాకు వివరాలు వెల్లడించారు.

ఘటన వివరాలు....

ఎస్పీ గారి ఆదేశాల మేరకు, మదనపల్లె డీఎస్పీ ఎస్. మహేంద్ర పర్యవేక్షణలో మదనపల్లె తాలూకా ఇన్స్పెక్టర్ కె. కళా వెంకటరమణ మరియు సిబ్బంది నిన్న (09-02-2026) మదనపల్లె తిరుపతి ప్రధాన రహదారిలోని యర్రగానిమిట్ట వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో వస్తున్న ఒక నంబర్ లేని లగేజీ ఆటోను తనిఖీ చేయగా, పైన ఉల్లిపాయల బస్తాలు పేర్చి ఉన్నాయి. పోలీసులకు అనుమానం వచ్చి లోతుగా తనిఖీ చేయగా, ఉల్లిపాయల కింద తొమ్మిది బస్తాల్లో దాచిన దాదాపు 179 కేజీల గంజాయి బయటపడింది. దీని విలువ సుమారు రూ. 44,65,000/- (నలభై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) ఉంటుందని అంచనా.

అరెస్టయిన నిందితులు..

పోలీసులు నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా వారి వివరాలు ఇలా ఉన్నాయి..

1. ఆవుల నాగరాజ (23): ఆటో డ్రైవర్, చంద్ర కాలనీ, మదనపల్లె.
2. ఆవుల సుగుణ (29): చంద్ర కాలనీ, మదనపల్లె.

వీరిపై మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్‌లో జతీఅఎవ చీశీ. 49/2026 (చీణూూ ూుఛ్) కింద కేసు నమోదు చేశారు. ఈ ముఠాలో ఉన్న మరో నలుగురు వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.



**యువత భవిష్యత్తుతో ఆడుకుంటే కఠిన చర్యలు ఎస్పీ హెచ్చరిక**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "మదనపల్లె పరిసర ప్రాంతాల్లో యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచాం. గంజాయి రవాణా చేసినా, విక్రయించినా చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో సహకరించాలి" అని కోరారు. భారీ గంజాయిని పట్టుకున్న మదనపల్లె తాలూకా పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.


# ఉ సామాన్య భక్తులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలి: మంత్రి ఆనం

**భక్తులు భద్రత విషయంలో, సౌకర్యవంతమైన దర్శనం అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదు...: మంత్రి ఆనం**

**దేవాదాయ శాఖ అధికారులు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలి : మంత్రి ఆనం**

**ఆలయ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి : మంత్రి ఆనం**

**ఆలయలలో ఉత్సవాలు ఇతర కృతువులను, వైదిక ఆగమాలు వైదిక పరమైన అంశాల్లో అధికారుల జోక్యం ఉండకూడదు : మంత్రి ఆనం**



అమరావతి(మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మహా శివరాత్రి పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకుని శ్రీశైలం సహా వివిధ శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ, వసతులు, ఏర్పాట్లపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాలతో పాటు శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ వంటి ప్రధాన ఆలయాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రి ఆనం సమగ్రంగా రివ్యూ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలు, కల్పించాల్సిన సౌకర్యాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సలహాలు, సూచనలు చేశారు. మహా శివరాత్రి నాటికి అన్ని శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ, పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్లు పూర్తి సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు, వసతులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా, వసతి సదుపాయాలు సకాలంలో లభించేలా కార్యచరణ అమలు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు.

దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయాలకు వచ్చే భక్తులను అగౌరవపరిచేలా లేదా ఇబ్బందులకు గురిచేసేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు.

రోజురోజుకూ ఆలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, మహా శివరాత్రి వంటి కీలక సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో దేవాదాయ శాఖ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. భక్తులకు గౌరవ మర్యాదల విషయం లో, సౌకర్యవంతమైన దర్శనం ఏర్పాట విషయంలో రాజిపడే ప్రసక్తి లేదని మంత్రి ఆనం స్పష్టం చేశారు. అలాగే ఆలయ ఆచార వ్యవహారాల్లో అధికారులు జోక్యం చేసుకోరాదని, పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులకు అవసరమైన పాలు, బిస్కెట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే ఇప్పటికే దేవాదాయ శాఖ కమిషనర్ జారీ చేసిన ూూాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఆనం మరికొన్ని కీలక సూచనలు చేస్తూ, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రద్దీ నియంత్రణకు స్పష్టమైన ప్రణాళికలు అమలు చేయాలని, ప్రసాదం పంపిణీ ఎక్కడా ఆలస్యం కాకుండా సక్రమంగా జరగాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టి ఆలయాల్లో పరిశుభ్ర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహా శివరాత్రి ఏర్పాట్లలో టెంపుల్ ఆఫీసర్లు, ఫెస్టివల్ ఆఫీసర్లు ఎ×ూలతో పాటు సామాన్య భక్తులకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి కేటాయించిన సమయాల్లోనే దర్శన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆనం సూచించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమీషనర్ కే.రామచంద్ర మోహన్, రిజినల్ జాయింట్ కమీషనర్లు, డిప్యూటీ కమిషనర్ లు జిల్లా మరియు దేవాదాయ శాఖ అధికారులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన శైవ క్షేత్రలలో ఉన్న కార్యనిర్వాహణాధికారులు పాల్గొన్నారు.